జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, మే 25, 2024 పేజీలు : 07

## ప్రత్యక్ష పరిశీలన మంచి అనుభవం



- పథకాల అమలపై సంపూర్ణ అవగాహన
- కలెక్టర్ అనురాగ్ జయంతి
- మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి
- తహసీల్దార్లతో కలెక్టర్ అనురాగ్ జయంతి
- జిల్లా పర్యటనకు వచ్చిన ఏఎస్ఓ శిక్షణ అధికారులతో సమావేశం

2లో

## ఉపాధి కష్టాలు

- కూలీలకు కనీస సౌకర్యాలు కరువు..
- పెరిగిన ఉపాధి కూలీ రేటు
- రోజు రోజు పెరుగుతన్న ఉపాధి ఆదరణ
- కూలీలకు ఉచిత పనిముట్లు "కరువు"
- ప్రథమ చికిత్స కిట్స్, టెంట్స్ "కరువు"



జమ్మికుంట, మే24( ప్రజా జ్యోతి): గ్రామాల్లో వలసలు తగ్గించి స్థానికంగా పని కల్పించాలనే లక్ష్యంతో గతంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2005 ఆగస్టు లో ప్రారంభించారు..ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి వంద రోజుల పాటు పని కల్పించాలి..కానీ కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటై ఐదేళ్ల పదవీ కాలం ముగిసినా.. నేటికీ ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టకపోవడంతో పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరగడంలేదని చెబుతున్నారు.. గతంలో ఉపాధి హామీ పనులకు వెళ్లి కొన్ని నెలలుగా వెళ్ళినట్లయితే కేవైసీ కాకపోవడంతో కొంతమంది ఉపాధి హామీ కూలీలకు కూడా సమయానికి పని కల్పించలేకపోతున్నారు...నూతనంగా ఉపాధి మిగతా 2లో..



# ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు

- అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు
- కలెక్టర్ పమేలా సత్పతి
- హుజురాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సందర్శన

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో

ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో వైద్య అధికారులు, సిబ్బంది సేవలందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు రెండు గంటల పాటు వైద్య సేవలను పర్యవేక్షించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. డాక్టర్లు సిబ్బంది మంచిగా సేవలందిస్తు న్నారా.. లేదా . అని అడిగి తెలుసుకున్నారు. దయాలసిస్ కేంద్రం, ఆపరేషన్ థియేటర్, మందులు నిల్వ ఉంచే గది, మెటర్నిటీ వార్డు, లేబర్ రూమ్ తో పాటు పలు వార్డులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతోనూ మాట్లాడారు. వైద్య సేవలకు సంబంధించి వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రైవేటు దవాఖాన కంటే ప్రభుత్వ మిగతా 2లో..



## రెచ్చిపోతున్న మాఫియా

- ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ సొంత కడుపు నింపుకుంటున్న అక్రమ వ్యాపారులు
- ప్రభుత్వ ఆఫీసుల ముందు నుండి అక్రమ ఇసుక మట్టి రవాణా
- అధికారుల నిర్లక్ష్యమా ప్రజా ప్రతినిధుల ఒత్తిడా !

సుల్తానాబాద్ మే 24 (ప్రజా జ్యోతి) మండలంలో అక్రమ మట్టి, ఇసుక రవాణా కు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధుల అండదండలతో నిత్యం అక్రమ మట్టి, ఇసుక రవాణా కొనసాగుతుంది. అధికారులు పట్టుకున్న, నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల ఫోన్ కాల్ రాగానే అన్ని సర్దుకుంటాయి. ఇది సుల్తానాబాద్ మండల అక్రమ మట్టి, ఇసుక వ్యాపారుల తీరు. ఆ ప్రజా ప్రతినిధి అండదండలతో ఎంత చేసిన అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఎందుకంటే ఆ ప్రజా ప్రతినిధి ఫోన్ కాల్ అంతా బలమైనది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వారు ఎలాంటి రాయాల్టీ ప్రభుత్వానికి చెల్లించకుండానే తమకు ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములతో పాటు, తమకు నచ్చిన భూములలో మట్టిని తోడేస్తూ ఉంటారు. ఇటుక బట్టీల మిగతా 2లో..




## రాజన్నను సేవలోసినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

వేములవాడ , మే 23 (ప్రజా జ్యోతి) : వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని గురువారం సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనం గావించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట డైరెక్టర్ ssవర్మ, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ఉన్నారు




# ఉపాధి కష్టాలు

మొదటిపేజీ తరువాయి..
హామీ పనులుకు చేరే కూలీలు వారం పనిచేసాక వారికి పని బుక్ వస్తుంది...

**కూలి రేటు పెంపుపై పెదవి విరుపు :**

ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు కేంద్ర ప్రభుత్వం 272 రూపాయల నుండి 300 రూపాయలకు పెంచారు..ఏకంగా 28 రూపాయలు పెంచడంతో గ్రామాల్లో, పల్లెల్లో వ్యవసాయ,వ్యవసాయేతర పనులు వేసవికాలంలో తగ్గుముఖం పట్టడంతో గతంతో పోల్చి నట్లయితే ఎక్కువ మంది ఉపాధి హామీ పనులకు వెళు తున్నారు.. నడవడానికి చేతగాని ముసలి వాళ్లు సైతం ఉపాధి హామీ పనులకు పరుగులు తీస్తున్నారు...అయితే కూలీ డబ్బులు మాత్రం చేసిన పనికి కొలతల ప్రకారం వేతనం చెల్లిస్తూండడంతో ఒక్కో కూలీకి రోజుకు 180 రూపాయలు నుంచి 250రూపాయల వరకు మాత్రమే అందుతోంది. కూలీ రేటును 300 రూపాయలకు పెంచినంత మాత్రాన తమకు ఒనగూరేదేమీ ఉండదని కూలీలు పెదవి విరుస్తున్నారు....ఉపాధి హామీకి పెంచిన కూలీ 300 రూపాయలు ఎవరికి పూర్తిగా అందడం లేదని దీనికి తోడు పని జరిగే ప్రదేశానికి ద్విచక్ర వాహనాలపై వెళ్లి రావడానికి పెట్రోల్ చార్జి అవుతుందని, ఉపాధి హామీ పని చేసే ప్రదేశం సుమారు 2 కిలోమీటర్ల నుండి 4 కిలోమీటర్ల దూరం ఉంటుందని ఇది ప్రయాణించడానికి వచ్చిన కూలీ డబ్బులో కొంత ఖర్చవుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అంతేకాకుండా సాంకేతిక కారణాలవల్ల కొందరికి రెండు మూడు నెలలైనా కూడా చేసిన పనికి డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

**అప్పుడలా... ఇప్పుడిలా...:**

ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలలో కొంతమంది గడ్డపార తో మట్టి తవ్వుతుంటే,మరి కొంతమంది పార,డబ్బాల సహాయంతో పనులు చేస్తారు.. 2007లో కూలీలకు గడ్డపారలు అందించారు. 2001లో గ్రామ



పంచాయతీకో టెంటు ఇచ్చారు. 2014లో గ్రూపుకో మెడికల్ కిట్ ఇచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి పరికరాలు.. సదుపాయాలూ లేవు. వీటికి బదులు కూలీ సొంతంగా గడ్డపార సమ కూర్చుకుంటే రోజుకు 10రూపాయలు వేతనంలో కలిపేవారు. తాగు నీటికి మరో 5రూపాయలు అందించేవారు. అయితే కూలీల వేతనాలు రెండేళ్ల క్రితం నుంచి రాష్ట్రంలో కేంద్ర సర్వర్‌కు అనుసంధానం చేయడంతో అసలు సమస్య మొదలైంది. అప్పటి నుంచి కూలీలకు సదుపాయాలు కల్పించలేకపోగా, వాటికి బదులు ఇచ్చే డబ్బులు కూడా అందించడం లేదు..కొన్ని చోట్ల నేల గట్టిగా ఉండి మట్టి తవ్వడం కష్టమవుతోంది. దీంతో కూలి గిట్టుబాటు కావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డపారలు, పారలు వంటి పరికరాలను కూలీలే వెంట తెచ్చుకుంటు న్నారు. గడ్డపారలకు మొన చేయించాలంటే వారానికి 100రూపాయల వరకు ఖర్చు అవుతోందని, తామే భరించాల్సి వస్తోందని వాపోతున్నారు.

**కానరాని ప్రథమ చికిత్స కిట్లు -కనీస సౌకర్యాలు**

ఉపాధి కూలీలకు ప్రమాదవశాత్తు గాయాలైతే ప్రథమ చికిత్స చేసేందుకు మెడికల్ కిట్లు అందజేసేవారు. అవి ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు..స్వల్ప గాయాలైన కూలీలు సొంతంగా గ్రామీణ వైద్యుల వద్ద చికిత్స చేయించుకుంటున్నారు...వేసవికాలం కావడంతో ఎండలు దంచికొడుతుండటంతో ఉపాధి కూలీలు పని



చేసే ప్రదేశంలో మౌలిక వసతులు కరువయ్యాయి. భానుడు భగభగ మండుతుండటంతో కూలీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనులు చేసుకోవాల్సి వస్తోంది. ఉపాధిహామీ చట్టం ప్రకారం పని ప్రదేశంలో నీడ, మంచి నీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఏమి కానరావడం లేదు. పని చేస్తున్న సమయంలో గాయాలైతే ప్రథమ చికిత్స అందించడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు సైతం పని ప్రదేశంలో ఉండటం లేదు. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయడమే మానేసింది. కనీసం తాగునీరు లేక పోవడంతో కూలీలు తమ వెంట నీళ్ల బాటిళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అక్కడక్కడా అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇచ్చిన కూలీల సంఖ్యకు అనుగుణంగా ఇవ్వకపోవడం తో ఎవరికి సరిపోవడం లేదు.100మంది కూలీలు ఉంటే 10ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నారని చెపుతున్నారు...పని ప్రాంతంలో ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు గాను టెంట్లు లేక ఎర్రటి ఎండలో పని చేసిన కూలీలు కొద్ది సేపైనా సేద తీరడానికి టెంట్లు వేయాల్సి ఉంది. కానీ ఎక్కడ టెంట్లు వేయకపోవడంతో కూలీలకు స్థానికంగా నిల్వ నీడ కరువవుతోంది...దీంతో చెట్ల కింద, ట్రాక్టర్ వాహనాల క్రింద కొందరు సేద తీరుతున్నారు. దూర ప్రాంతాల్లో పని చేసేందుకు రవాణా వసతి కల్పించాలన్న నిబంధన ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి...మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు జూన్ 4న రానున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడే కేంద్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటున్నారు.

# రెచ్చిపోతున్న మాఫియా

మొదటిపేజీ తరువాయి..
వ్యాపారులు చెరువుల నుండి నల్ల మట్టిని ఇష్టారాజ్యంగా ఇతర ప్రాంతాల నుండి తరలిస్తున్న సదరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధి చూచి చూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది.ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టుకున్నట్లే పట్టుకొని జరిమానా వేసి వదిలివేసామని చేతులు దులుపుకుంటున్నారు ఇది సుల్తానాబాద్ మండలంలో జరుగుతున్న మాఫియా ఆగడాలు. అంతేకాకుండా ఇదే మండలంలో కాంట్రాక్టర్లు సైతం తమకు ఇసుక మట్టి కావాలంటే ఆ ప్రజాప్రతినిధి అండదండలతో ఏదైనా చేస్తారు. ఇలా సుల్తానాబాద్ మండలంలో అవినీతి అక్రమార్కుల చేతిలో బందీ అయింది. ఇకపోతే మట్టి అక్రమ వ్యాపారులు ఇంటి నిర్మాణాలతో పాటు, రియల్ ఎస్టేట్ కు కూడా మట్టిని అధిక ధరలకు విక్రయించుకుంటూ లక్షలాది రూపాయలు ఆర్థిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు లేకపోలేదు. ఇలా అక్రమ మట్టి ఇసుక వ్యాపారం ద్వారా కోట్లాది రూపాయలు ఆర్థిస్తూ పబ్బం గడుపుకుంటున్నా వారికే సమాజంలో పేరు ఉంటుంది అన్న ఆపోహాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య దేశంలో ఇలా అక్రమ వ్యాపారం ద్వారా లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ పబ్బం గడుపుతున్న వారే ఎక్కువ అయ్యారు. ఇప్పటికైనా ప్రజల జీతాలతో ఉద్యోగం చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు తాము ప్రజలకు ఏమి చేస్తున్నామని ఒకసారి ఆత్మ విమర్శన చేసుకొని, ప్రజలకు అవసరం అయ్యే కార్యక్రమాల పట్ల దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఇకనైనా మండలంలో జరుగుతున్న అక్రమ దందాలకు అధికారులు చెక్కు పెట్టెన లేదా వేచి చూడాల్సిందే.

## సమరయోధుల కుటుంబాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 24: స్వాతంత్ర్య సమరయోధులు , వారి కుటుంబాలకు సంబంధించి అపరిష్కృతంగా వున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించిందని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధులు వారి కుటుంబాలు గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను కొద్ది రోజుల క్రితం లేఖ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రెవిన్యూ చీఫ్ సెక్రటరీకి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో స్వాతంత్ర్య సమరయోధుల వ్యవసాయ భూములకు సంబంధించిన ఎన్ ఓ సీలు, ఇంటి స్థలాల కేటాయింపు అంశాలతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాలలో ఫ్రీడం ఫైటర్స్ భవనాల నిర్మాణం తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ టి. శేఖర్ 33 జిల్లాల కలెక్టర్ లకు జారిచేసిన ఆదేశాల కాపీ ప్రతులను బాలసాని వెంకటేశం మీడియాకు విడుదల చేశారు. సమర యోధుల కుటుంబాలకు తగిన గుర్తింపును ఇచ్చి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు లకు స్వాతంత్ర్య సమర యోధుల వారసుల పక్షాన బాలసాని వెంకటేశం ధన్యవాదాలు తెలిపారు.

# ప్రత్యక్ష పరిశీలన మంచి అనుభవం



రాజన్న సిరిసిల్ల, మే 24, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించడంతో మంచి పని అనుభవం వస్తుందని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ కు చెందిన ఏఎస్ఓలు (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్) శిక్షణలో భాగంగా జిల్లాకు 27 మంది ఈ నెల 20 వ తేదీన రాగా, 24 వ తేదీన వారి పర్యటన ముగింపు సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ, పట్టణ గృహ నిర్మాణ, హైవే రహదారుల, కార్మిక, ఉపాధి కల్పన తదితర శాఖలకు ఎంపికైన ఏఎస్ఓలు ఐదు రోజుల్లో గ్రామాల్లో ఏమి పరిశీలించారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలును పరిశీలించడంతో సంపూర్ణ అవగాహన వస్తుందని వివరించారు. విధి నిర్వహణలో ఈ అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలలో ఇక్కడి పండుగలు, పూజలు, జీవన శైలి శిక్షణకు వచ్చిన వారందరికీ ఒక మధురానుభూతిగా నిలిచిపోతుందని కలెక్టర్ వివరించారు. శిక్షణకు వచ్చిన వారు తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి, ముస్తాబాద్ మండలం నామాపూర్, ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్, చందుర్తి మండలం సనుగుల, గంభిరావు పేట మండలం నర్మాలలో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, వైకుంఠ దామాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్ వాడీలు, ఎగువ మానేరు, వివిధ పంటల సాగు తీరును నేరుగా పరిశీలించారని జడ్పీ సీఈవో ఉమారాణి తెలిపారు. ఇక్కడ రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి**

మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలని తహసీల్దార్లను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ధరణి, మీ సేవ, పెండింగ్ కోర్టు కేసులు, ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు పరిశీలించి తమ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ల పరిధిలో లేని వాటిని ఆర్డీఓలు, కలెక్టర్ కు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కోర్టు కేసులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. లారీల కొరత, ఇతర ఇబ్బందులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రైస్ మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు

మొదటిపేజీ తరువాయి...
దవాఖానల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అత్యుత్తమ సేవలతోనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని చెప్పారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని సూచించారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిం చాలని పేర్కొన్నారు. మందులకు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని, ఎమర్జెన్సీ మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా అదనంగా వైద్య సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిరంతరం విద్యుత్ ఉండేలా చూసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ జరపాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. దవాఖానకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని వైద్యాధికారులకు సూచించారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దాదాపు 500 మందికి పరీక్షలు చేస్తున్నామని సిబ్బంది వివరించారు. అదేవిధంగా ఇంక్యుబేటర్ గదిని సందర్శించి అందులో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం పనికిరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ బీ చందు, ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో సునీత, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, వాణిలత, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీల లో సత్తా చాటిన జిల్లా వాసి

### జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ లో ప్రథమ ద్వితీయ బహుమతులు.



సిరిసిల్ల టౌన్: మే 24(ప్రజా జ్యోతి) హైదరాబాదులో మే 22,23 న జాతీయస్థాయి మాస్టర్స్ గేమ్స్ ఛాంపియన్షిప్ పోటీలు సికింద్రాబాద్ లోని బి.వి గురుమూర్తి స్విమ్మింగ్ పూల్ లో జరిగినవి. అయితే బుధ గురు వారాలలో జరిగిన ఫెడరేషన్ కప్ 50 ఏజ్ గ్రూప్ స్విమ్మింగ్ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన చొప్పదండి శ్రీనివాస్ 50 ఏజ్ కేటగిరి మెన్ విభాగంలో 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ప్రథమ బహుమతి,100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ద్వితీయ బహుమతి,50 మీటర్ల బ్యాట్ స్ట్రోక్ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించి సత్తా చాటాడు. జాతీయస్థాయి ఫెడరేషన్ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనటానికి వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. చొప్పదండి శ్రీనివాస్ ప్రథమ ద్వితీయ బహుమతులను సొంతం చేసుకుని 50 ఏజ్ లో కూడా సత్తా చాటడం బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ , సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్, బిజెపి నాయకులు పత్తిపాక సురేష్, గారి పెల్లి ప్రభాకర్, రెడ్డబోయిన గోపి, భాస్కర్, అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## గెస్ట్ టీచర్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



సిరిసిల్ల టౌన్: మే 24(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ళ గ్రామంలోని (బాలికల) గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లో విద్యార్థుల కు పాఠాలు భోదించేందుకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాధ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల స్థాయిలో అయితే గణితం, భౌతిక, రసాయన, జంతు, వృక్ష శాస్త్రాలు, పాఠ శాల స్థాయిలో అయితే తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘీక శాస్త్రం అలాగే పి .ఈ .టి వ్యాయామ ఉపాధ్యాయురాలు విషయాలను బోధించేందుకు ఆసక్తి గల అర్హులైన వారు జూన్ 2వ తారీఖున ఉదయం నుండి పాఠశాలలో డెమోలు టామన్నారు. పాఠశాలకు వచ్చేవారు రిలివెంట్ సర్టిఫికెట్లు తీసుకునిరావాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా ఎంపికైన వారు 2024-25 విద్యా సంవత్సరం మొత్తం విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి

## నయనానందకరంగా నరసింహస్వామి రథోత్సవం

కథలాపూర్, మే 24(ప్రజాజ్యోతి): దుంపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం శుక్రవారం నయనానందకరంగా సాగింది. జాతర అనంతరం సంప్రదాయబద్ధంగా సాగే రథ యాత్రను తిలకించేందుకు భక్తులు వందల సంఖ్యలో పోటెత్తారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పూజలు మహ దీపారాధనలు నిర్వహించారు. అనంతరం పుష్పాలతో స్వామి వారిని అలంకరించి రథంపై కొలువుదీర్చి గ్రామంలో పుర వీధులగుండా ఊరేగించారు. కొండ ఎగువనున్న స్వామి వారిని దర్శించుకునే వీలు లేని భక్తులు రథంపై స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉంటుందని తెలిపారు.



# ఏరియా ఆసుపత్రిలో వైధయ విధాన పరిషత్ కమీషనర్ తనిఖీ





వేములవాడ, మే 24: వేములవాడ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై ఆయన ఆసుపత్రిలో తిరిగి పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆయన వైద్యాధికారులను అభినందించారు.సుమారు లక్ష 40 వేల మంది ఓపి సేవలను ఏడాదిలో అందుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరిండెంట్లు డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, మురళీధర్ రావు, వైద్యాధికారులు సంతోష్ చారి, తిరుపతి, నిషాత్ సల్మా సుభాషిని మరియు వైద్య సిబ్బంది ఉన్నారు.`-

ఏరియా ఆసుపత్రిలో వైధయ విధాన పరిషత్ కమీషనర్ తనిఖీ వేములవాడ, మే 24: వేములవాడ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై ఆయన ఆసుపత్రిలో తిరిగి పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆయన వైద్యాధికారులను అభినందించారు.సుమారు లక్ష 40 వేల మంది ఓపి సేవలను ఏడాదిలో అందుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరిండెంట్లు డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, మురళీధర్ రావు, వైద్యాధికారులు సంతోష్ చారి, తిరుపతి, నిషాత్ సల్మా సుభాషిని మరియు వైద్య సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల సమస్యల పరిష్కరించండి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ కు కాంగ్రెస్ పార్టీ వినతి



గోదావరిఖని, మే 24 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎలకలపల్లి గేట్ వీర్లపల్లి, లక్ష్మీపురం, చైతన్యపురి కాలనీ తదితర ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి కందుల సతీష్,పార్టీ ఎస్ ఎస్ సి ఎల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకర్ రామగుండం కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మురికి కాలువల మట్టిని తొలగించే హెడ్ లైన్స్ లో వీధి దీపాల మరమ్మత్తు స్పెషల్ డ్రైవ్ డ్రైనేజ్ పూడికలు తొలగించాలని కోరారు.డివిజన్ లో సైడ్ డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయని ,డివిజన్ లోని చాలా డ్రైనేజీలు దుర్గంధం వ్యాప్తి చెందుతున్నాయని వాపోయారు.దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ డ్రైనేజీల్లో పూడిక తీయాలని గతంలో పలు మార్లు కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు.ఈ ప్రాంతంలో కార్పొరేషన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపడితేనే ఈ డ్రైనేజీలు శుభ్రమయ్యే పరిస్థితి ఉందని, డివిజన్ పరిధిలో వీధి దీపాలు సరిగా వెలగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి అయ్యిందంటే చాలా ప్రాంతాలు చీకటి మారుతున్నాయని ,పాములు, విష పురుగులతో డివిజన్ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి వెంటనే 14వ డివిజన్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# క్రీడకారులకు పండ్ల పంపిణీ



ఇల్లంతకుంట మే 24 (ప్రజా జ్యోతి)విద్యార్థులు చదువు తో పాటుగా క్రీడల్లో రాణీంచాలని ఇల్లంతకుంట ఎంపిటిసి ఒగ్గు నర్సయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడ శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మండలంలోని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. విద్యార్థులు క్రీడలను ఆడడం వలన ఆరోగ్యంగా ఉంటారని, మానసికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చదువు తో పాటుగా, క్రీడల్లో రాణీంచేందుకు ప్రోత్సహించాలని ఆయన అన్నారు.ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ప్రతి విధ్యార్థి ముందుకు సాగాలన్నారు. చేడు వ్యసనాలకు బానిసకాకుండా యువత సన్మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. విద్యార్థులకు , యువతకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకరావాలని కోరారు. అనంతరం అరటి పండ్లను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఈటిలు సానబాబు, నర్ర శ్రీనివాస్ రెడ్డి,మామిడిశ్రీనివాస్, నిర్వహకులు దాసరి శివరాం, ఒగ్గు మధు, కీసరి బాబు, యాస నిఖిల్, పైస మోజేష్, నవీన్, రుషి, విక్కీ, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖని యువకుడు తెరంగేట్రం

### రాజు యాదవ్ సినిమాలో సెకండ్ హీరోగా ప్రశాంత్



గోదావరిఖని, మే 24 (ప్రజా జ్యోతి) గోదావరిఖని కి చెందిన నామని ప్రశాంత్ (ఉత్తర ప్రశాంత్) తెరంగేట్రం చేశాడు. సినిమాలలో నటించాలన్న తన కలను సహకారం తీసుకున్నాడు. రాజుయాదవ్ అనే సినిమా లో రెండవ హీరోగా నటించాడు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ సినిమా విడుదల స్థానిక రాజేష్ థియేటర్ లో రాజు యాదవ్ సినిమా రిలీజ్ సందర్భంగా ప్రశాంత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.టాకీస్ లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాల మౌనిక రాజు పలువురుతో కలిసి సినిమాను వీక్షించారు. గోదావరిఖని ముద్దు బిడ్డ నామని ప్రశాంత్ (ఉత్తర ప్రశాంత్) నటించిన సినిమాని విజయవంతం చేసి మన గోదావరిఖని ముద్దు బిడ్డను ఆశీర్వాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సాయి కుమార్ సీనియర్ రిపోర్టర్ గాంధీ, లక్ష్మి నగర్ వ్యాపారావేత్త నామని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ 7వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు బాదం వసంత, లక్ష్మి నగర్ యూత్ లీడర్ సుధీర్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ కాఫీలు ఇవ్వాలని వినతి



గోదావరిఖని, మే 24 (ప్రజా జ్యోతి) సింగరేణి లో రిటైర్డ్ కార్మికులకు, ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీలు ఇవ్వాలని ఏఐటియుసి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం యూనియన్ నాయకులు ఓసిపి 3 సి.హెచ్.పి అధికారులకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం మాట్లాడుతూ సింగరేణి లో మూడు దశాబ్దాల పాటు పని చేసి రిటైర్ ఐన కార్మికులకు ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీల కోసం ఆర్జీ 2 లోని వివిధ గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపిలలో అధికారులకు యాజమాన్యం, సి.ఎం.పి.ఎఫ్ ఆదేశాల మేరకు సంబంధిత డాక్యుమెంట్ లతో దరఖాస్తు చేసుకొని ఆరు నెలలు గడిచినప్పటికీ వారికి రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీలు ఇవ్వలేదని, దీంతో వారు అనేక అవస్తలు పడుతున్నారని, కొంత మంది పెన్షన్ దారులు మరణించారని, వారి నామీనీలు పెన్షన్ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలంటే రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీలు లేకపోవడం వల్ల పెన్షన్ పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు. రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులు పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్నారని వారిని యాజమాన్యం ఇబ్బందులకు గురి చేయవద్దని విజ్ఞప్తి చేశారు.రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీలు ఇచ్చే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులు గుంపుల కుమార స్వామి, కలవల జగన్నాథం ఉన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలను చేర్పించాలి



మెట్ పల్లి ప్రతినిధి మే 24 ( ప్రజా జ్యోతి) : మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలను చేర్పించాలని ప్రిన్సిపాల్ తిరుపతి అన్నారు. మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం మక్కా మసీద్ వద్ద పిల్లలను మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించాలని అవగాహన కార్యక్రమ ంనిర వ్హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు మంచి ఆహారం, ఆటలు, ఆట వస్తువులు ఆడేందుకు ప్లేగ్రౌండ్ ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్సా అధ్యక్షుడు అబ్దుల్ జావిద్, అజ్మత్ ,గౌస్, జలీల్ ,షఫీ తో పాటు తదితరు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న యాసంగి ధాన్యం కొనుగోలు

**అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**
**నిర్దేశిత లక్ష్యంలో దాదాపు 92 శాతం మేర ధాన్యం కొనుగోలు పూర్తి**
**గతంలో కంటే ఎక్కువ వడ్లు కొనుగోలు**
**605 కోట్ల 20 లక్షల విలువ గల ధాన్యం కొనుగోలు చేసి 499 కోట్ల 58 లక్షలకు పైగా నిధులు రైతుల ఖాతాలో జమ చేశాం**
**కొనుగోలు ప్రక్రియ ప్రతినిత్యం పర్యవేక్షణ**





పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -24: 2023-24 సీజన్ యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పెద్దపల్లి జిల్లాలో జోరుగా కొనసాగుతున్నదని, నిర్దేశిత లక్ష్యంలో ఇప్పటి వరకు దాదాపు 92 శాతం మేర ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో ప్రతినిత్యం పర్యవేక్షిస్తు ధాన్యం కొనుగోల ప్రక్రియను గతం కంటే వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సీజన్ లో ఇప్పటికే గత ఏడాది కంటే ఎక్కువ వడ్లను కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో నిర్దేశిత 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంలో ఇప్పటివరకు 2 లక్షల 75 వేల 826 మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 38 వేల 720 మంది రైతుల వద్ద నుంచి 605 కోట్ల 20 లక్షలకు పైగా విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 35 వేల 653 మంది రైతులకు 499 కోట్ల 58 లక్షలకు పైగా ధాన్యం డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ధాన్యం అమ్మిన మూడు రోజులలోనే ఖచ్చితంగా రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతున్నదని, నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు ఏర్పాటు చేసి ధాన్యం క్లీనింగ్ చేయడం ద్వారా తాలు సేరుతో వచ్చే కోతల సమస్యను పరిష్కరించామన్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటూ వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టి సకాలంలో చెల్లింపులు జరుపుతున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.



## పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించిన కేజీఆర్

ముస్తాబాద్ మే 24(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడం వలన తన బాధ్యతగా తీసుకొని కల్వకుంట్ల గోపాలరావు ప్రైవేట్ ఉపాధ్యాయుల చేత పిల్లలకు విద్యాబోధన చేయించడం వలన చాలామంది పిల్లలకు గురుకుల పాఠశాలలో సీట్లు వచ్చాయని గ్రామస్తులు తెలిపారు.మోహినికుంట గ్రామానికి చెందిన బొల్లవేణి మల్లేష్ భాగ్యల చిన్న కుమారుడు హేమంత్ కు గంగాధర గురుకుల పాఠశాలలో పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించాడని తెలిపారు.విద్యార్థి హేమంత్ ను కల్వకుంట్ల గోపాలరావు శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాసరావు,గోవర్ధన్ రావు,బిల్ల మురళి,మినుప దేవయ్య,ఎల్ల దేవకిషన్, రాజం,భూమరాజు,శ్రీనివాస్, శీలం నర్సింలు,శీలం జితేందర్,గొట్టె సుమన్ మరియు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మోహిని కుంట గ్రామస్తులు, యువకులు మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోండి



ఎల్లారెడ్డిపేట, మే 24 ప్రజా జ్యోతి –: ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత మెరుగైన విద్య అందిస్తున్నామని , యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని, ప్రభుత్వ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులు కోరారు. తేదీ 24న కోరుట్లపేట, బొప్పాపూర్,రాగట్లపల్లి, పదిర గ్రామాల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉచిత పుస్తకాలు అందించబడుతాయని, అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన , విశాలమైన గదుల సౌకర్యం, ఇంగ్లీష్ , తెలుగు మీడియం బోధన సౌకర్యం,స్కాలర్షిప్ సౌకర్యం కలదని, తెలిపారు. సాంస్కృతిక, క్రీడల్లో ప్రోత్సాహం , ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవకులను తయారు చేయడం, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు , ప్రతిభా పురస్కారాలు,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల యెల్లారెడ్డిపేట అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, బుట్ట కవిత ,కోడిముంజ సాగర్, చిలుక ప్రవళిక తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి మే 24 ( ప్రజా జ్యోతి ) : టి పి సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన స్వగృహంలో శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రాము గౌడ్, పెద్దపల్లి గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.



# బండ్ల బోనాల పండగ కోసం ఏర్పాట్లు పూర్తి

**ఆదివారం ఎల్లారెడ్డి పేటలో బండ్ల బోనాల పండగ**



ఎల్లారెడ్డిపేట, మే 24 ప్రజా జ్యోతి–: ప్రతి ఏటా ఆనవాయితీగా ఎల్లారెడ్డి పేటలో వస్తున్న బండ్ల బోనాల పండుగ కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా బండ్ల బోనాల పండుగ కోసం ఏర్పాట్ల కోసం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు. బండ్ల బోనాల పండుగ ను ఆదివారం సాయంత్రం ప్రారంభించనున్నట్లు సమావేశములో పాల్గొన్న వారు తెలిపారు.మొదటగా రావి చెట్టు హన్మాండ్ల గుడి ఎదురు వీధి నుండి సార్గమ్మ, పోచమ్మ వీధి గుండా ప్రారంభమై చివరకు ఎల్లమ్మ గుడి వద్ద ముగుస్తాయి.ఇట్టి కార్యక్రమం లో బోనాలు ఎత్తుకుని అమ్మ వార్లకు నైవేద్యములు సమర్పించే వారికి టవల్ లను మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ తన స్వంత డబ్బులతో అమ్మ వార్ల టవల్ లను అందజేశారు.ఇట్టి కార్యక్రమం లో ఒగ్గు బాలరాజు యాదవ్ తో పాటు పారి పెల్లి రాంరెడ్డి, మేగి నర్సయ్య, బుచ్చి లింగు సంతోష్ గౌడ్,అల్లం శ్రీకాంత్,శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్ వైస్ చైర్మన్ గంట వెంకటేష్ గౌడ్, సద్ది మద్దుల సంఘం అధ్యక్షుడు మద్దుల పద్మా రెడ్డి,ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కోరుట్ల పేట లక్ష్మారెడ్డి, భారత్ సిమెంట్ డీలర్ నేవూరి సత్యం రెడ్డి, కాసార్ల స్వామి, కొడిమోజు దేవేందర్,చందనం బ్రహ్మ చారి, చెన్ని ఎల్లయ్య, దేవయ్య, దేశపండి ఆంజనేయులు, దేశపండి మల్లేశం, కుమ్మరి లచ్చయ్య, కుమ్మరి చంద్రం చందనం నాగ భూషణం ,చందనం రాములు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గడ్డం ఆనందం, గడ్డం వెంకటేష్,చందనం రాము జల్లి చంద్రయ్య,కొన్నె పోచయ్య, మద్దుల రవి తదితరులు పాల్గొన్నారు .

# అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి మరో శాఖ కేటాయించడం సరికాదు



గోదావరిఖని, మే 24 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్ లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి మరో అవినీతి శాఖ అప్పగించడం సరికాదని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత –రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రామగుండం కార్పొరేషన్ లో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి గతంలో బర్త్, డెత్ సర్టిఫికెట్ల విషయంలో ఆరోపణలు ఎదుర్కున్నారని అలాంటి అధికారికి మరో కీలక శాఖ అప్పగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యల వల్ల కార్పొరేషన్ మరింత అపనిందల పాలయ్యే అవకాశం ఉందని, చిన్న చిన్న సర్టిఫికెట్లు ఇచ్చే విషయంలో గతంలో పెద్ద పెద్ద కుంభకోణాలు జరిగాయని గుర్తు చేశారు. వెయ్యికి రెండు వేలకు చేతి చాపిన అధికారే మళ్లీ చోటా నేతల అండదండలతో మరో శానిటేషన్ కీలక శాఖ అప్పగించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయని వెల్లడించారు. తమకు అనుకూలమైన వ్యక్తిని శానిటేషన్ విభాగంలో పెట్టడం వల్ల చకచకా పనులు సాగుతాయనే ఉద్దేశంతో కొందరు నాయకులు కార్పొరేషన్ లో హవా కొనసాగిస్తున్నారని, సదరు అధికారి ఇప్పటికే చెత్తను సేకరించే ప్రధాన వాహనాలకు డీజిల్, పెట్రోల్ కొట్టించే విషయంలో తన పాత బుద్ది చూపిస్తున్నాడని విమర్శించారు. రోజుకో ప్రాంతంలో మూడు ట్రిప్పులు కొట్టే చెత్త సేకరణ వాహనాలను ఏకంగా ఒకట ట్రిప్ నడిపిస్తూ మిగిలిన డీజిల్, పెట్రోల్ ను పక్కదారి పట్టిస్తున్నాడని,డివిజన్ లో చెత్తతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రతిరోజు డివిజన్ లలో ఇదే తంతు జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఇలాంటి అధికారుల పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, అవినీతి అధికారులపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్ చేశారు. అభాసు పాలవుతున్న శానిటేషన్ విభాగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని,ఈ విషయంలో జిల్లా రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని హెచ్చరించారు.

# పారిశుద్ధ్యాన్ని పాటించి ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలి

**జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

ఎల్లారెడ్డిపేట, మే 24 ప్రజా జ్యోతి : గ్రామంలో పారిశుద్ధ్యన్ని కాపాడి ప్రజలను ఆరోగ్యవంతులను చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య మండల, పంచాయతీ అధికారులను శుక్రవారం ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామ పంచాయితీని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తనిఖీ చేశారు. గ్రామంలోని కాంపోస్ట్ షెడ్డు, పార్కు, నర్సరీలను పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పంచాయతీ సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్యం కాపాడడానికి సక్రమంగా, నిత్యం విధులను నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవు అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంట మండల పరిషత్ అధికారి వజీర్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి ఎల్ సంపత్ రెడ్డి, కారోబార్ పంతంగి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పులి రాజులు ఉన్నారు.





## అంజన్న సేవలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్

మల్యాల, మే 24 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని శుక్రవారం తెలంగాణ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# పెద్ద హనుమాన్ జయంతికి భక్తులకు ఇబ్బంది కలకుండా ఏర్పాట్లు

**ఆలయ ఈవో చంద్రశేఖర్**

మల్యాల, మే 24 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు క్షేత్రంలో జూన్ 1 వ తేదీ శనివారం దశమి పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా జయంతి సందర్భంగా మే 30 వ తేదీ గురువారం నుండి జూన్ 1 వ తేదీ వరకు జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ చంద్రశేఖర్ శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆలయ ఆగమన శాస్త్ర ప్రకారం ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఎంతో వైభవ్వేతంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రం నలుమూలల నుంచి దీక్షా స్వాములు భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనానికి ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. మే 29 ( బుధవారం) సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు యగశాల శుద్ది,పుణ్యాహవచనం, అఖండ దీపస్థాపన ఉత్సవాలు ప్రారంభమవుతాయని స్వామి వారికి పట్టు వస్త్రాలు మే 30వ తేదీ గురువారం ఉదయం భద్రాచలం నుండి శ్రీ స్వామివారికి వచ్చిన పట్టువస్తాలను మేళతాళాలతో,కళాబృందాలతో,కోలాట బృందాలతో వై జంక్షన్ నుండి ఎదుర్కొని స్వామి వారికి సమర్పించబడునని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసిన విధంగానే మూడు రోజులపాటు కళాకారులకే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు వాహన పూజల వద్ద ప్రత్యేకంగా స్టేజి చేస్తామని తెలిపారు.





### ఆలయాలంకరణ

మూడు రోజులపాటు ఉత్సవాలకు దేవాలయమునకు రంగులు సున్నాలు వేసామని, తాత్కాలిక విద్యుత్ దీపాలతో సుందరీకరించబడునని, దేవాలయముకు యజ్ఞ మండపమునకు పూలతో అలంకరణ ఉంటుందని తెలిపారు.

### చలివేంద్రాలు ఏర్పాటు

వేసవి దృష్ట్యా భక్తులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా దేవాలయ ప్రాంగణము నందు కొండ కింద జేఎన్టీయూ పార్కింగ్ స్థలాలలో 28 చోట్ల భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాలు క్యూలైన్లో సేవా సమితి వారికి భక్తులకు త్రాగునీరు అందే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు.

### చలువ పందిళ్ళు కాయర్ మ్యాట్స్

వేసవికాలం దృష్ట్యా రహదారుల వెంట చలువ పందిర్ల ఏర్పాటు దేవాలయ ప్రాంగణంలో కాళ్లు కాలకుండా కాయర్ మ్యాట్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు.

### మాల విరమణ,తలనీనాలు

భక్తితో స్వామివారి దీక్ష తీసుకొని విరమణ కోసం వచ్చే భక్తుల కొరకు ప్రత్యేక ఎప్పట్లు చేశామని దీక్ష మండపం నందు నందు సుమారు 300 మంది అదనముగా 4 రోజులకు అర్చకులను ఏర్పాటు చేశామని తెలిపారు. స్వామి వారికి తలనీలాలు సమర్పించుకునే భక్తులకు ఇబ్బంది కలవకుండా 3 చోట్ల ప్రత్యేకమైన స్థలాలను ఏర్పాటు చేశామని సుమారు 1500 మంది నాయి బ్రాహ్మణులనుతో ఏర్పాటు చేశామని తెలిపారు.

### కోనేటి పుణ్య స్నానాలు

భక్తుల సౌకర్యార్థం కోనేరు వద్ద షవర్స్ ఏర్పాటు చేశామని కోనేరు యందు ప్రతిరోజు నీటిని మార్చి మళ్లీ నింపడం జరుగుతుందని తెలిపారు.

### భక్తులకు స్వాములకు దర్శనానికి దారి

దీక్ష స్వాములకు భక్తులకు మాల ధారణ మంటపం,కేశ ఖండన ప్రాంతాలు,కోనేరు,స్వామి వారి దర్శనానికి,ప్రసాదాలకు వెళ్లే మార్గాలను అర్థమయ్యే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎప్పటికప్పుడు శానిటైజేషన్ ప్రత్యేక ఏర్పాట్లు.

### ప్రసాదాల ఏర్పాటు

భక్తులకు స్వామివారి ప్రసాదం 4 లక్షల వరకు ఏర్పాటు చేస్తున్నామని ఎప్పటికప్పుడు భక్తుల రద్దీ దృష్ట్యా పులిహోర ప్రసాదము తయారు చేస్తామని, 7 టికెట్ కౌంటర్స్ మరియు 7 ప్రసాద్ కౌంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### మెట్ల మార్గం

కాలినడకన స్వామివారిని దర్శించుకుని మెట్ల మార్గంగా వచ్చే భక్తుల కోసం లైటింగ్ సౌకర్యం నీటి సౌకర్యం కల్పిస్తామని టికెట్ కౌంటర్స్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### పార్కింగ్ రాకపోకలు

ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యంకు 7 వాహన పార్కింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు,త్రాగునీటి వసతి,మరుగుదొడ్లు శానిటైజేషన్ నిర్వహించాలని,రాత్రి వేళ్ళలో లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

### వైద్య సేవలు

భక్తులకు ఓఆర్ఎస్,ప్రథమ చికిత్స కు సంబంధించిన మందుల ఏర్పాటు చేయనున్నట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు.అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 6 మెడికల్ క్యాంపులను,2 అంబులెన్సులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

### శానిటైజేషన్

పారిశుధ్య పనులకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.కార్యక్రమాల నిర్వహణ బాధ్యత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి,డిప్యూటి సి.ఈ.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### భద్రతా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాలతో భక్తుల భద్రత నిమిత్తం 64 సీసీ కెమెరాలు ఉండగా మరియొక 48 సీసీ కెమెరాను అదనంగా ఏర్పాటు చేశామని,సుమారు 900 మంది వరకు వివిధ క్యాడర్లో పోలీస్ సిబ్బంది జయంతి ఉత్సవాలలో భక్తులకు భద్రత పర్యవేక్షిస్తారని తెలిపారు. సమావేశంలో ఆలయ ఈవో ఏ.చంద్ర శేఖర్,ఎఈవో అంజయ్య,సునీల్,శ్రీనివాస్ శర్మ ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జనగామ కు పాపన్న గౌడ్ నామకరణంపై హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి ఆనంద్ గౌడ్



మెట్ పల్లి ప్రతినిధి మే 24 ( ప్రజా జ్యోతి) : జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామ కరణం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ గీతా కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపల్లి ఆనంద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ లో చెప్పిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకొని తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. పాపన్న గౌడ్ నామకరణతో గత 30 సంవత్సరాలుగా చేసిన ఉద్యమాలకు గాను ముఖ్యమంత్రి గుర్తించినట్లు తెలియజేశారు. గీత గౌడ, కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బావు శంకర్ గౌడ్,మోత్కూరు లింగ గౌడ్ ఎనగందుల శ్రీనివాస్ గౌడ్ ( బాస్) పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బిజీగిరి దర్గా కమిటీ కోశాధికారి మృతి



జమ్మికుంట, మే24( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్ (48) పక్షవాతం,కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో గత నెల రోజుల నుంచి చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.ఈ సంద ర్భంగా దర్గా ముతవల్లి మొహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ , ఇతర కార్యవర్గ సభ్యులు వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. మహమూద్ దర్గా కమిటీకి చేసిన సేవలను కొనియాడారు.

## రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**



సుల్తానాబాద్ మే 24 (ప్రజా జ్యోతి) రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలి శుక్రవారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలోని వినాయక రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియను, గోదామును అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు మిల్లుల వద్ద ఎలాంటి కోత విధించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వానాకాలం విత్తనాలపై అవగాహన కార్యక్రమం

**వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**



ముత్తారం మే, 24 (ప్రజా జ్యోతి) శుక్రవారం రోజు మండలంలోని రైతులకు వానాకాలంలో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై శుక్రవారంపేట గ్రామంలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ రైతుల విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్ తీసుకొని పంటకాలం అయిపోయే వరకు భద్రపరచుకోవాలని అన్నారు.బిల్ పై విత్తన లాట్ నెంబర్,గడువు కాలంలను సరి చేసుకోవాలని అన్నారు.వరి రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగ వేయాలని తద్వారా భూసారం పెరుగుతుందన్నారు. వరి పంట కోత తర్వాత వారిలో కోయకాలను కాల్చకుండా నీరు వేసి మూడు బస్తాలు ఎస్ఎస్పి వేసినచో వరి కొయ్య కాళ్లు మురిగి భూసారం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హారిక రైతులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య



జమ్మికుంట, మే24( ప్రజా జ్యోతి): వీణవంక మండలం పోతి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు సాయి కీర్తన తండ్రి రాజయ్య, 17 సంవత్సరాల విద్యార్థిని కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు..ఎస్సై తోట తిరుపతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లాలో గల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరము పూర్తి చేసుకొని వేసవి సెలవులు కాబట్టి ప్రస్తుతము ఇంటివద్దనే ఉంటుందని,మృతురాలికి నెలసరి వచ్చినప్పుడు విపరీతమైన కడుపునొప్పి వస్తుంటుందని తల్లిదండ్రులకు చెప్పేదని అన్నారు... అట్టి కడుపు నొప్పి భాధ భరించలేక ఈ నెల17న ఉదయము 11 గంటలకు జీవితము మీద విరక్తి చెంది గడ్డి మందు త్రాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన తండ్రి తో పాటు బంధువులు చికిత్స నిమిత్తం జమ్మికుంట లోని ఆసుపత్రికి తీసుకుని రాగ వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యము కోసం వరంగల్ లోని అజర హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్స పొందుతూనే శుక్రవారం మధ్యాహ్నం 2:50 గంటలకు చనిపోయిందని మృతురాలి తండ్రి గట్టు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దు



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 24 ప్రజలు పలు రకాల పనుల కొరకు తహసిల్దార్ కార్యాలయం వచ్చేవారు దళారులను నమ్మి మోసపోవద్దని తహసిల్దార్ ఎండి జాహేద్ పాషఅన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోనితహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనులు చేపిస్తానని ఈ సేవ మీ సేవ లోఅమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు అవసరమైతే క్రిమినల్ కేసులు బుక్ చేయవలసి వస్తుందనిదళారులను హెచ్చరించారు ధర దళారులను ఆశ్రయించకుండా నేరుగా సంప్రదించాలని సూచించారు. తమ పరిధిలో గల పనులను చేయనున్నట్లు పేర్కొన్నారు.



## ముస్లింలకు ఓ బి సి సర్టిఫికెట్ల రద్దు పట్ల హర్షం

### కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి

జమ్మికుంట,మే24(ప్రజా జ్యోతి): దేశంలో ఎక్కడ లేని విధంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కులాలకు జారీచేసిన ఓబీసీల ధ్రువీకరణ పత్రాలను కోర్టు రద్దు చేయడం పట్ల ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు..శుక్రవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరం లో పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసిందని, దీంతో లక్షలాది మంది ఓబీసీలకు తమకు అందాల్సిన ప్రయోజనాలు కోల్పోవాల్సి వచ్చిందని, నిజమైన ఓబీసీలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ విషయంపై అనేక రోజులపాటు ప్రత్యేకంగా విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు 2010 నుండి ముస్లింలకు జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లను మొత్తాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు సంచల తీర్పు ఇచ్చిందని, ఇది మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఓబీసీలపై ఉక్కు పాదం మోపుతూ, అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని , పైగా ముస్లింలకు ఓబిసి ధ్రువపత్రాలు అందించి అసలైన ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నేడు కోల్ కత్తా హైకోర్టు తీర్పుతో ఓబీసీలకు సరైన న్యాయం జరిగిందని, దేశంలో మమతా మెనర్జీ లా వ్యవహరించే ప్రభుత్వాలకు ఇది గుణపాఠం లాంటిదన్నారు..ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రావుల వేణు, జిల్లా కోశాధికారి ప్రభాకర్, మండలాధ్యక్షులు గంట సంపత్ కుమార్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమాచార్య 616 వ జయంతి



మెట్ పల్లి ప్రతినిధి జరాలకు షుగర్, మే 24 ( ప్రజా జ్యోతి) : పద కవిత పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య జయంతి సందర్భంగా ఆరాధనోత్సవాలను సప్తస్వర కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరాలయంలో గురువారం సాయంకాలం నిర్వహించారు. జ్యోతిప్రజ్వలానంతరం కరీంనగర్ నుండి వచ్చిన సంగీత కళాకారులు బొజ్జ రేవతి, కట్ట మంజుల, ప్రసాద్, రమేష్ మరియు మట్టేల రాధిక, ఎలిగేటి జ్యోతి, సంజీవ్, రంగు శ్రీను, మట్టేల గంగాధర్ తదితరులు అన్నమాచార్యుల కీర్తనలను ఆలాపించారు. నిర్వాహకులు పరాంకుశం నర్సయ్య మాట్లాడుతూ, అన్నమాచార్యులవారు వెంకటేశ్వరుల అనన్య భక్తుడు, సుమారు 32000 కీర్తనలను రచించారు. కానీ, 12000 కీర్తనలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీరి రచనలు భక్తి, జానపద, వైరాగ్య, శృంగారంతో ప్రజాధారణ పొందాయని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి సాబీర్ హుస్సేన్, శికారి రాము, రక్షల్, మారుతి, భాగ్యలక్ష్మి , ఏ. ఆర్. రెహమానం, మురళి, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

## గోశాలలో ఆలయ ఇంచార్జ్ ఈఓ రామకృష్ణ తనిఖీ



వేములవాడ, మే 24, (ప్రజా జ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ కట్ట గోశాలలో ఇంచార్జ్ ఈఓ రామకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. విధులలో నిర్లక్ష్యం ఉండరాదని ఉద్యోగులకు సూచించారు. వారి వెంట ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రతాప నవీన్ కుమార్, గోశాల పర్యవేక్షకులు గుండు నరసింహమూర్తి, సీసీ ఎడ్ల శివ సాయి ఉన్నారు.

# మొక్కల పెంపకం చేపట్టండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**రాజపల్లిలో అమ్మ ఆదర్శ పాఠశాల**
**పనుల పరిశీలన**





ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాజపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గదుల్లో చేపట్టిన పనులను పర్యవేక్షించారు. ఏమేం పనులను చేపట్టారని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు టాయిలెట్స్, ఇతర వసతుల సంబంధించిన పనులు చేపట్టామని వివరించారు. అదేవిధంగా సంప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాష్ రూముల్లో టైల్స్ వేయించాలని సూచించారు. పాఠశాలలో అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలలో ఖాళీ స్థలం బాగుందని, ఇందులో పండ్లు, పూల మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ దే

**రైతుల కష్టాలపై ఆ పార్టీ నేతలువmd**
**మాట్లాడటం హాస్యాస్పదం**
**రైతుల సంక్షేమం కోసం ప్రాజెక్టులు**
**నిర్మించిన కాంగ్రెస్**
**కమిషన్ల కోసం కక్కుర్తి పడి కాలేశ్వరం**
**నిర్మించిన బిఆర్ఎస్**
**ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన**
**ఘనత కాంగ్రెస్ పార్టీది**
**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**
**పులి ఆంజనేయులు గౌడ్**
**జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్**
**కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**




కరీంనగర్, మే 24, (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతన్నలు రుణమాఫీ పంట నష్టం ధాన్యం దోపిడీపై కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ కల్లాల్లో కంటే రోడ్లపైనే ఒడిగాపులు కాశారని, అప్పుడు హరీష్ రావు, కేటీఆర్ మొద్దు నిద్రలో ఉన్నారా అని ప్రశ్నించారు. వారి పాలనలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పడినట్లు అయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ఆరు నెలలు గడవక ముందే బిఆర్ఎస్ నేతలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నెల చట్టాలను వ్యతిరేకించే క్రమంలో చేపట్టిన ఆందోళన వల్ల 925 మంది రైతులు చనిపోయినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు దీరిన సందర్భంలో పండిన ప్రతి గింజను కొనడం జరుగుతుందని మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి చెంగబోతున్నారని ముందే గ్రహించి మతిభ్రమించి బిఆర్ఎస్ నేతలు రైతుల సమస్యల పట్ల రాజకీయం చేస్తున్నారని, ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంటే ఓర్వలేక బిజెపి, బిఆర్ఎస్ నేతలు అస్పష్టమైన విధానాలతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన సమయంలో దాన్యం కొనుగోలు చేపట్టకుండా గోదాములను ఎత్తివేసి, తూకంలో అవకతవకలు సృష్టించి మిల్లర్ల ద్వారా అందిన దగ్గరికి దోచుకొని ఎరువుల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకుండా రైతన్నలను ఇబ్బందులు పెట్టింది వాస్తవం కాదా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కమిషన్ల కోసం కక్కుర్తి పడి తన ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మించామని చెప్పుకుంటున్న కాళేశ్వరం పూర్తిగా నిండకుండానే దెబ్బ తినడం వల్ల ఏర్పడిన నీటి కొరతతో నేడు ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. రైతుల పట్ల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ నిర్మించిన భారీ నీటి పారుదల ప్రాజెక్టులు ఎన్ని వరదలు వచ్చినా చెక్కుచెదరలేదని, ఇది కాంగ్రెస్ పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా కొలువుదీరిన మూడు నెలల్లోనే ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి నడిరోడ్డుపై నడిపించినప్పుడు జాతీయ మీడియా సంస్థల్లో ఆ వార్తలు ప్రచురితమైతే అప్పుడు హరీష్ రావు కేటీఆర్ ఎక్కడ పడుకున్నారు, కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని అన్నారు. నాడు వైయస్సార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క సంతకంతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులకు అందించిన సంక్షేమ ఫలాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, జూపాక సుదర్శన్, చింతల ఎల్లా రెడ్డి, గాలి అనీల్ కుమార్, కొత్తూరి ప్రమీల, బత్తుల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించిన ఏసిపి

**సరైన విత్తనాలతో పంట దిగుబడి**
**హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్**




జమ్మికుంట, మే24( ప్రజా జ్యోతి): రైతులు వర్షాకాలం సీజన్ లో పంటలు వేసుకోవడానికి నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని విత్తుకోవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం లో పంటలు వేసుకోవడానికి అందరూ దుక్కి దున్ని విత్తనాల కొరకు ఎదురుచూస్తూ ఉన్నారని ప్రస్తుత పరిస్థితుల్లో నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉండటం వల్ల రైతు సోదరులందరూ కూడా మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను మీరు పొందాలని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి విత్తనాలతో పాటు నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు మోసపోకుండా నాణ్యమైన పత్తి విత్తనాలను వరి విత్తనాలను ఎంచుకొని మీ పంట పొలాల్లో నాటుకోవాలని మార్కెట్లో విత్తనాలను ఖరీదు చేసేటప్పుడు కచ్చితంగా బిల్లు తీసుకోవాలని ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి నకిలీ విత్తనాలను తీసుకుంటే ఆ తర్వాత భారీగా నష్టపోతారని అలాంటి నష్టం మీకు వాటిల్లకుండా ఉండాలంటే నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని తీసుకోవాలని తెలుపుతున్నాం. ఎవరైనా ఎక్కడైనా నకిలీ విత్తనాలు మీకు ఇవ్వాలని చూసిన మీ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ సంబంధిత పోలీసు అధికారులకు కానీ లేదా వ్యవసాయ అధికారులకు కానీ సమాచారం అందించాలని తెలిపారు... ఈ సందర్భంగా రైతులకు సూచనలతో కూడిన ఫ్లెక్సీని విడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ వి రవి, వీణవంక ఎస్సై తోట తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

